జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కావలెను
ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్
రాజన్న సిరిసిల్ల జిల్లా : వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట
పెద్దపల్లి జిల్లా : జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.
ప్రజాజ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 28-10-2025


## అంగన్ వాడీలు అందించిన
# సేవలు మరువలేనివి

**బీజేపీ అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతాం**

**ఎంపీ లాడ్స్ తో పిల్లలకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయండి**

**కరీంనగర్ 'పోషణ మాసం' ముగింపు ఉత్సవాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్**




**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 27( ప్రజాజ్యోతి):** కోవిడ్ మహమ్మారి సమయంలోనూ, అనేక క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు అంగన్ వాడీలు అందించిన సేవలు మరువలేమని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లోని కళాభవన్ లో సోమ వారం మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు నిర్వహించిన 'పోషణ మాసం' ముగింపు ఉత్సవాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు.వారి సేవలను గుర్తించడంతో పాటు వేతనాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే తప్పనిసరిగా అంగన్ వాడీలకు వేతనాలను పెంచుతామని చెప్పారు. దేశంలో ఒకప్పుడు చిన్నపిల్లలు పోషకాహార లోపంతో ఇబ్బందులు పడ్డారని, అనేక వ్యాధుల బారిన పడ్డారని చెప్పారు.

మిగతా 7లో...



- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి
- రాబోయే 2 రోజులపాటు తుపాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం
- పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ం ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్



## అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా
# జాగ్రత్తలు పాటించాలి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 27: (ప్రజా జ్యోతి) :**

తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో రైతుల పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.పత్తి, ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, ఐడీఓసీ నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు.

మిగతా 5లో...





# అధికారుల
# ధనదాహానికి వ్యక్తి బలి..

- ఆగిన కొండగట్టు గత అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డ్ గుండె
- మూడేళ్ల పాటు ఉద్యోగం మూడు నెలల నుండి ఇంటికే పరిమితం
-ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసై - దిక్కు తోచని స్థితిలో కుటుంబ సభ్యులు

మిగతా 10లో...


# వెయిట్ లిఫ్టింగ్ విజేతకు సన్మానం



**చొప్పదండి, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):**
చొప్పదండి మండల రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రాగంపేట గ్రామానికి చెందిన తొర్తీ బానుప్రసాద్ ఇటీవల జరిగిన అండర్ 17 వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అద్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో గెలుపొందాడు. అనంతరం రాష్ట్ర స్థాయికి కూడా ఎంపికైనందున జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దొంతిసారపు సంపత్ సోమవారం శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్, పీడీ ఆశ్మాత్ సుల్తానా, ఉపాధ్యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భాజపా కార్యకర్త కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించిన బండి సంజయ్ కుమార్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి ):** భాజపా సీనియర్



నాయకుడు నిమ్మల సత్యం గత రెండు రోజుల క్రితం అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోగా వారి కుటుంబంలో భరోసా నింపేందుకు కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్లో ఆ కుటుంబాన్ని పరామర్శించాడు కుటుంబ స్థితిగతులు పిల్లల విద్య విషయాలు అడిగి సమాచారం తెలుసుకున్నాడు కుటుంబానికి అండగా ఉంటామని పార్టీ తరపున హామీ ఇచ్చాడు.

## పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమం



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 27,ప్రజాజ్యోతి:**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో భాగంగా సోమవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన పెంచేందుకు వివిధ పాఠశాలల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రజా రక్షణ, భద్రతకు సంబందించిన పోలీసు చట్టాల గురించి సమగ్రంగా వివరించడం అలాగే పోలీసు విధులు, షీ టీమ్స్, భరోసా సెంటర్ల ద్వారా అందిస్తున్న సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందిని తెలిపారు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్ ల ఏర్పాటు, ట్రాఫిక్ నిబంధనల గురించి, సైబర్ నేరాల గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించడంతో పాటు. సైబర్ నేరాల కట్టడికి, సైబర్ క్రిమినల్స్ ను పట్టుకునేందుకు పోలీసు విభాగం సాంకేతికతను అందిపుచ్చుకుని తీసుకుంటున్న చొరవ గురించి వివరించినట్లు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ బృందం,ఎస్ఐ నరేష్ కుమార్, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# పోలీసు అమరులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలి

**- అదనపు ఎస్పీ చంద్రయ్య**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి ):**
రిజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే పోలీస్ శాఖ, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సైకిల్ ర్యాలీలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్,ఆర్. ఐలు మధుకర్,రమేష్ ,యాదగిరి,ఎస్. ఐలు, ఆర్. ఎస్. ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# మద్యం దుకాణాలకు లక్కీ డ్రా పూర్తి

**-పారదర్శకంగా మద్యం దుకాణాలకు లక్కీడ్రా-94 మంది విజేతలకు షాపులు కేటాయింపు**

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 27,ప్రజాజ్యోతి:**
మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టి దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించారు. మొత్తం 2,730 దరఖాస్తులు వచ్చాయి. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సైజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 94 మద్యం షాపులకుగానుమొత్తం 2730 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు,లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్లు అందరికీ చూపిస్తూ పారదర్శకంగా డ్రా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతోటోకెన్కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. లక్కీ డ్రా హాలులోకి మొబైల్ ఫోన్లను అధికారులు అనుమతించడం లేదు, జిల్లా కలెక్టర్,ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రావు,ఎక్సైజ్ సిఐలు రాము,అశోక్ కుమార్,శ్రీనివాసులు,మాధవిలతఇతర ఎక్సైజ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు,



# పెట్రోల్ బంక్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఏఎంసీ చైర్మన్

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండలం పదిర రాగట్లపల్లె ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటుచేసిన హెచ్పి పి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ బాలచందర్ రెడ్డి పెట్రోల్ బంక్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ సాబేర



బేగం షేక్ గౌస్, హెచ్పి సేల్స్ ఆఫీసర్ బలరాం శర్మ, ముఖ్య అతిథులుడాక్టర్ సత్యనారాయణ స్వామి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్టు బాలచందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

**ముస్తాబాద్: అక్టోబర్ 27:**

( ప్రజా జ్యోతి ) ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హనుమాన్ టెంపుల్ నుండి రైతు వేదిక వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పాల్గొన్నారుపోలీసు అమరవీరులకు జోహార్లు ప్రజలకు ఇట్లాంటి ఇబ్బందులు కలిగిన తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుండి ఆదుకునే మొదటి వ్యక్తి పోలీస్ అన్నారు 100 నంబర్ కు ఫోన్ కొట్టగానే వెంటనే స్పందించి ప్రజల కి రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తు ఆపదలో ముందుండే వ్యక్తులు మన పోలీస్ అన్నలు అన్నారు ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలతో మమేకమైనా కూడా అదే సందర్భంలో సంఘవిద్రోహ శక్తుల పట్ల ఘాటుగా వ్యవహరిస్తూ ప్రజలకు మంచి చేయడం లో ముందుంటున్నారు అన్నారు. ఈ



కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. గజ్జల రాజు. మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్. జిల్లా నాయకులు మండల నాయకులు సీనియర్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు

**-వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం**





**వేములవాడ, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి):**

వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి, పేకాట ఆడుతున్న రామ్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, దేవయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూపేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు హన్మాజిపేట గ్రామ శివారులో తనిఖీ చేపట్టగా, నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 40, 210 రూపాయలు, ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రాణం పణంగా పెట్టి కుటుంబాన్ని కాపాడినడాగ్ లియో

**-విష సర్పాలను సంహరించిన పప్పీవీర కుక్క!**





**మానకొండూర్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి) :**

మానకొండూరు మండలం ఊటూర్ గ్రామానికి చెందిన దాసరి అంజయ్య (జర్నలిస్ట్, ఐ.సి.ఐ. లక్ష్యం క్లబ్ కరీంనగర్ ప్రెసిడెంట్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ స్పీకర్ %డ% ట్రైనర్)కి నోరు లేని మూగ జీవాల పెంపకం అంటే ఎంతో ఇష్టం. ఆయన ఇంట్లో నాటు కోళ్లు, కుందేళ్లు, పక్షులు, మేకలు, కుక్కలు (డాగ్స్) వంటివి ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఉంటాయి. ఈ జీవాలన్నింటికి 'లియో' అనే పప్పీ డాగ్ అన్నీ తానై కాపలా ఉంటుంది. లియో ఆ ఇంటికి పెద్ద దిక్కుగా మారి, ఇప్పటివరకు ఎన్నో విష సర్పాలను చంపి కుటుంబాన్ని రక్షించింది. **పాముతో లియో పోరాటం** :కుటుంబానికి రక్షణఇటీవల ఒక రోజు దాసరి అంజయ్య కుటుంబ సభ్యులంతా ఇంట్లో ఉండగా, పొడవాటి విష నాగు పాము ఇంట్లోకి వేగంగా చొరబడింది. తమ కుటుంబాన్ని రక్షించేందుకు లియో వెంటనే ఆ పాముపై దాడి చేసి చంపి, ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. ఆ సమయంలో వెటర్నరీ డాక్టర్ కిషన్ తన ప్రాణాలను కాపాడారు. ఈ సంఘటన అప్పట్లో టీవీ ఛానెళ్లు, పలు పత్రికల్లో మారుమోగింది. కోడ్ భాషలో హెచ్చరికః మరోసారి ప్రాణాపాయం నుండి రక్షణతాజాగా ఆదివారం రోజున మళ్లీ ఇంట్లోకి పాము రావడం కోళ్లు, పిచ్చుకలు గుర్తించాయి. అవి తమ 'కోడ్ భాష'లో అరుపులు, కేకలు వేయడం ద్వారా లియోను అప్రమత్తం చేశాయి. కుటుంబానికి ఏదో ప్రమాదం వస్తుందని గ్రహించిన లియో, స్పాట్‌కు వెళ్లి చూడగా, నాగు పాము కుందేళ్ళ బోనులోకి చొరబడుతుండగా చూసింది. ఆగ్రహంతో ఊగిపోయిన లియో, దాని తోక పట్టి బయటకు లాగింది. కోపోద్రిక్తమైన పాము లియోపై ఎదురుదాడి చేయగా, లియో మెడ భాగాన్ని గట్టిగా పట్టి నేలకేసి బాదడంతో పాము కదల్లేని స్థితిలోకి వచ్చింది. దేవునిలా ఆదుకున్న డాక్టర్ కిషన్ ఈ సంఘటన జరిగిన వెంటనే దాసరి అంజయ్య లియోను తన బైక్‌పై కరీంనగర్ వెటర్నరీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆదివారం కావడంతో ఆస్పత్రి మూసి ఉండటం, డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో, వారికి తెలిసిన డాక్టర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెటర్నరీ పెద్ద డాక్టర్ కిషన్ వారి కూతురు, డాక్టర్ సృజన హుటాహుటిన 'సిరి మెడికల్ షాప్ వద్దకు చేరుకుని దాదాపు నాలుగు గంటల పాటు లియోకు మెరుగైన వైద్యం అందించారు. లియోను విష సర్పాల బారి నుండి కాపాడటం డాక్టర్ కిషన్ కి ఇది మూడోసారి. ఇంత మంచి మనసుతో, అంకితభావంతో మూగ జీవాలకు వైద్యం చేసిన డాక్టర్ కిషన్ ,డాక్టర్ సృజన వారి కుటుంబాన్ని దాసరి అంజయ్య కుటుంబం అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలియజేసింది. లియో వీరత్వం, వెటర్నరీ డాక్టర్ కిషన్ మానవత్వం కనువిప్పు కలిగించే అంశాలు. మూగ జీవాలపై ప్రేమ, వాటికి రక్షణ కల్పించడంలో లియో చూపే సాహసం ఎందరికో ఆదర్శం.

# పెండింగ్ బిల్లులు వసూలు చేసి అభివృద్ధికి పాటుపడాలి

**డిపిఓ. వీర బుచ్చయ్య.**

**కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** గ్రామాల్లో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులను వసూలు చేసి గ్రామాల అభివృద్ధికి సెక్రెటరీ పాటుపడాలని. జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో సూచించారు అనంతరం మండల కేంద్రంతో పాటు పెద్దరాతి పెల్లి గ్రామంలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఈయన వెంట. ఎంపీ ఓ మహమ్మద్ హరిఫ్. గ్రామ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.



# కళాకారుడువారాల దేవయ్యకు పురస్కారం

**వేములవాడ, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి):** వేములవాడకు చెందిన వారాల దేవయ్య కు నటనలో ప్రతిభ కనబరిచినందుకు స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ బంగారు నంది పురస్కారం ప్రకటించారు. ఈ సందర్భంగా హైదారాబాద్ లో సినిమా, దూరదర్శన్, యూట్యూబ్ కళాకారులకు అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోదర్శక నిర్మాత రేలంగి నరసింహారావు, సినీ దర్శకులు పసుపునురి శ్రీనివాస్ ప్రొడ్యూసర్ రామ్ సత్యనారాయణ, అవార్డుల అధినేత కేవై గిరిరాజులు వారాల దేవయ్యను సత్కరించి, బంగారు నంది అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వారాల దేవయ్య మాట్లాడుతూ ఎంతో మంది పేద సినీ, టీవీ కళాకారులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నందుకు గాను సంస్థ అధినేత కేవై గిరిరాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి అవార్డుల ప్రోత్సాహకం నటనపై ఆసక్తిని కలిగిస్తాయని అన్నారు.




# సీసీఎస్ పోలీస్ స్టేషన్ కార్యాలయం ప్రారంభం



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 27,ప్రజాజ్యోతి:**

కరీంనగర్‌లో సీసీఎస్ పోలీసుస్టేషన్ నూతన కార్యాలయాన్ని కరీంనగర్ పోలీస్‌కమిషనర్‌గౌస్ ఆలం సోమవారం ప్రారంభించారు,ఇంతకుముందు కరీంనగర్ టూ టౌన్ పోలీసుస్టేషన్ భవనం పైన ఉన్న సెంట్రల్ క్రైమ్ పోలీసుస్టేషన్‌ను కరీంనగర్ రూరల్ ఏసీపీ కార్యాలయ కాంపౌండ్‌లో నిర్మించిన నూతన భవనంలోకి తరలించారు, ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నూతన భవనం ద్వారా సీసీఎస్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని,వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సీసీఎస్ పోలీసుస్టేషన్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని ముఖ్యంగా నేరస్థులను పట్టుకోవడంలో వారి సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు,ఏసీపీలుశ్రీనివాస్,వెంకటస్వామి,విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్ లతో పాటు సీసీఎస్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోనరావుపేట ఎంపీడీఓగా స్నిగ్ధ పదవీ బాధ్యతల స్వీకరణ



కోనరావుపేట: అక్టోబర్.26(ప్రజా జ్యోతి): కొనరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓగా స్నిగ్ధ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు ఇంచార్జి ఎంపీడీఓగా ఉన్న గూడ శంకర్ రెడ్డి నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు.ఎంపీడీఓగా విధుల్లోకి చేరిన స్నిగ్ధకు కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి, పరిపాలనలో పారదర్శకతకు కృషి చేస్తానని నూతన ఎంపీడీఓ స్నిగ్ధ పేర్కొన్నారు. ఉద్యోగులు, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయంలో లక్ష గౌరమ్మ కుంకుమార్చన జరుపబడును

**-ఆలయ ధర్మకర్త కూర తిరుపతి గుప్త**



ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి ): ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో శివాలయంలో సోమవారం రోజున సాయంత్రం కార్తీక మాసం సందర్భంగా రాచర్ల గొల్లపెల్లి లోని కాశీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం కార్తీకదీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .మహిళలు స్వామివారికి. అత్యంత భక్తిశ్రద్ధలతో జలాభిషేకం నిర్వహించి కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కూర తిరుపతి గుప్తా వచ్చేనెల నవంబర్ 9 తేదీన శివాలయంలో లలితా యజ్ఞం లక్ష గౌరమ్మల కుంకుమార్చన కార్యక్రమం ,శివ కళ్యాణం కార్తీక దీపోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ - క్షేత్ర స్థాయిలో పనుల పరిశీలన**



వేములవాడ, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వీటీఏడీఏ ఆధర్యంలో చేపడుతున్న అభివృద్ధి, విస్తరణ పనులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు. ఆలయ విస్తరణలో భాగంగా ప్రణాళిక ప్రకారం ఇప్పటివరకు చేపట్టిన కూల్చివేత పనులను ఆలయ, ఆర్ అండ్ బి అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రచార రథం, ఆలయం ముందు రహదారి విస్తరణ, తదితర అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ఇంచార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రగతిలో ఉన్న పనుల వివరాలను, కల్పించబోయే సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. ఈసందర్భనలో ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, నీటి పారుదల శాఖ ఈఈ కిషోర్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తహాశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు. గుడి చెరువు బండ్ సందర్శనవీటీఏడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న వేములవాడ గుడి చెరువు బండ్ ను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బండ్ నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభించారని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భనలో పర్యాటక సంస్థ ఎస్ఈ సరిత, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహాశీల్దార్ విజయ ప్రకాష్ రావు, పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**- చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు**



వేములవాడ, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి): చందుర్తి మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పోలీస్ల ఆధ్వర్యంలో పలు వీధుల్లో విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. పోలీసుల త్యాగాలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పునాది పూర్వ ప్రాథమిక విద్య

**పిల్లలతో పలకలపై అక్షరాలను దిద్దించిన - ఎంఈఓ ప్రభాకర్**



ధర్మారం అక్టోబర్ 27(ప్రజా జ్యోతి న్యూస్):పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని చింతలపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు,తల్లిదండ్రుల సమక్షంలో మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ ప్రీ ప్రైమరి సెక్షన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ పిల్లలతో పలకపై అక్షరాల దిద్దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యకు పునాదిలాంటిది పూర్వ ప్రాథమిక విద్య అని అన్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి కంటే ముందుగా పాఠశాల సంసిద్ధత,ఆటపాటలతో కూడిన విద్య పూర్వ ప్రాథమిక పాఠశాలల్లోనే నేర్చుకుంటారని ఈ స్థాయి విద్యార్థి విద్యాభ్యాసానికి పునాది అని అన్నారు.తమ గ్రామంలో ప్రీ ప్రైమరి సెక్షన్ మంజూరు కావటం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత,కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు శ్రీనివాసరావు,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీలత,ప్రీ ప్రైమరి ఇన్స్ట్రక్టర్ స్రవంతి,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

**వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి**






**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కరీంనగర్ బ్యూరో,అక్టోబర్ 27( ప్రజాజ్యోతి):తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి , ధాన్యం, మొక్కజొన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కోతలు చేసిన మొక్కజొన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**


**-100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి**

**-రాబోయే 2 రోజులపాటు తుపాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం**

**-పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు**

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**






**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 27: (ప్రజా జ్యోతి) :** తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో రైతుల పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.పత్తి, ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, ఐడీఓసీ నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజోన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని ఆదేశించారు.పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని మంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజోన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ ఉత్పత్తులను కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కులాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలన్నారు12% కంటే ఎక్కువ తేమ ఉంటే సిసిఐ కేంద్రంలో పత్తి కొనుగోలు చేయాలన్నారు. మన రైతులకు నష్టం కల్గవద్దని వీలైనంతవరకు పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని, బోర్డర్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన దగ్గర పంట అమ్ముకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ధాన్యం, పత్తి, మొక్కజోన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉదృతంగా జరుగనుందని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా ప్రస్తుతం పత్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల అప్ డేట్ మొబైల్ నెంబర్ వివరాలు సేకరించి షెడ్యూల్ ప్రకారం పత్తి కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.**రైతులకు అందుబాటులో ఉండాలి-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్:**రైతులకు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని, పంట ఉత్పత్తులు వర్షానికి తడవకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఏఓ అఫ్జల్ బేగం, డీ సీ ఓ రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, సీసీఐ, డీసీఎంఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి**



**వేములవాడ, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి):** చందుర్తి మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఎన్గల్, మర్రిగడ్డ, జోగాపూర్, కిష్టంపేట, సింగిల్ విండో ఆధ్వర్యంలో బండపల్లి, రామరావుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి స్థానిక నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు దళారులకు దాన్యం విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ముకుంద రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు ఇందూరి మదు, కరీం, సాయి, ఏపీఎం పవన్ కుమార్, సీఈఓ శ్రీ వర్ధన్ రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట

**ఇప్పటికే 7కోట్ల మొక్కలను నాటాం**

**సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి వెంకటేశ్వర్లు**



**గోదావరిఖని , అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నామని సింగరేణి సంస్థ డైరెక్టర్ పి అండ్ పి కొప్పుల వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రయోగాత్మకంగా అర్జీవన్ రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్,జీడికే 1అండ్3 ఇంక్లైన్ సమీపంలో నూతన అగ్రో ఫారెస్ట్రీ మోడల్ ప్లాంటేషన్ ను ఏర్పాటు చేశారు.సోమవారం రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్ వద్ద జరిగిన కార్యక్రమానికి డైరెక్టర్ పి పి హాజరై అగ్రో ఫారెస్ట్రీ మోడల్ ప్లాంటేషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంస్థ సిఎండి బలరాం సూచనల మేరకు ఆర్జీ1 ఫారెస్ట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వినూత్నంగా ఆగ్రో ఫారెస్ట్రీ మోడల్ ప్లాంటేషన్ ను ప్రారంభించామన్నారు.బొగ్గు తీసే క్రమంలో భాగంగా కొంత పర్యావరణ విధ్వంసం జరుగుతుందని,ఇందుకు ప్రత్యామ్నాయంగా విరివిగా మొక్కలు నాటి సింగరేణిలో పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రాముఖ్యతను ఇస్తున్నామన్నారు.ఇప్పటికే సుమారు 15వేల హెక్టార్లలో సుమారు 7కోట్ల మొక్కలతో చెట్లను నాటి వనాలను ఏర్పాటు చేశామని,తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు అనేక జీవజాతులకు ఆవాస కేంద్రాలుగా మారి అడవులను తలపిస్తున్నాయని తెలిపారు.ఈ అడవులను గవర్నమెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి సి ఎ ల్యాండ్ (కంపాన్సేటరీ ఎఫారెస్టేషన్) ల్యాండ్ కింద ఇచ్చి పర్యావరణ పెంపుదల పట్ల సింగరేణి నిబద్ధతను చాటుతున్నట్లు చెప్పారు.2025 సంవత్సరం గాను సింగరేణిలో అన్ని ఏరియాలో కలుపుకొని సుమారు 600 పై చిలుక హెక్టార్లలో మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తున్నామని,మొక్కల కోసం ఇతరులపై ఆధారపడకుండా సింగరేణి స్వయంగా 11ఏరియాలలో సుమారు 12నర్సరీలను ఏర్పాటు చేశామని,సంవత్సరం పొడవునా మొక్కలను పెంచి వాటిని కాపాడుతున్నట్లు డైరెక్టర్ పిపి వివరించారు.ఒక సంవత్సరం మొక్క నుండి సుమారు నాలుగు సంవత్సరాలు వయసు గల మొక్కలను పెంచి పెద్ద చేసి వాటిలో అవసరమైన వాటిని అవసరమన్న స్థలాలలో నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నట్లు వెల్లడించారు.సుమారు 40 నుండి 50 లక్షల మొక్కలను సింగరేణి నర్సరీలలో పెంచి ఓబి డంపులపై ఖాళీ స్థలంలో మొక్కలను నాటి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నిబంధనలను పాటిస్తున్నామన్నారు.బొగ్గును రవాణా చేసే క్రమంలో సిహెచ్ పిల వద్ద,బొగ్గును రవాణా చేసే రోడ్ల వెంబడి దుమ్ము దూళి ఎక్కువగా వస్తుందని,అలాంటి ప్రాంతాలలో ఎక్కువ శ్రద్ధతో హైడెన్సిటీ ప్లాంటేషన్,గ్రీన్ కారిడార్లను ఏర్పాటు చేస్తున్నామని,ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సింగరేణిలో అడగడుగున పచ్చదనం ఉండే విధంగా చర్యలు చేపడుతూ ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.అనంతరం వివిధ రకాల మొక్కలు నాటారు.ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం చంద్రశేఖర్,రమేష్,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డిజిఎం బానోత్ కర్ణ,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,అశోక్ రావు,వర ప్రసాద్,బ్రహ్మాజీ రావు,లక్ష్మిరాజు,హన్మంతరావు,సెక్యూరిటీ ఇన్స్పెక్టార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీ సంస్కరణ దినోత్సవాల సైకిల్ ర్యా లీ

**ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణ నుంచి హెచ్పి పి పెట్రోల్ బంక్ వరకు పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు యువత,మూడు కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని నిర్వహించి పోలీస్ అమరవీరుల గురించి తెలియజేశారు జరిగిందని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది విద్యార్థి ,విద్యార్థులు యువత పాల్గొన్నారు.



# మహిళ అధికారులను అవమానిస్తారా

- తక్షణమే సీఎం విచారణ జరిపించాలి-రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి
- రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే పట్టింపు లేదా
- పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు
-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 27( ప్రజాజ్యోతి): రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలని కోరారు. అలాంటి మంత్రులను కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎంఐఎంకు చెందిన రౌడీషీటర్లు పోలీసులను చంపినా, హత్యాయత్నం చేసే స్థాయికి పెట్రేగి పోతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందన్నారు. జూబ్లీహిల్స్ లో ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం కాళ్లు పట్టుకునే స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి రావాలంటే యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో సోమవారం కరీంనగర్ లోని మేరా యువ భారత్ కార్యాలయంలో మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ




స్మరించుకునేలా, ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు “సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్” పేరిట అనేక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించిందన్నారు. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి పాదయాత్రలు చేయాలని సంకల్పించిందని తెలిపారు. డీసీపీ చైతన్యపై హత్యాయత్నం చేసిన రౌడీషీటర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యూపీ ప్రభుత్వ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎంఐఎం వద్ద మోకరిల్లుతున్నారని వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.

# కిక్కిరిసిన భీమేశ్వర ఆలయం

- కార్తీక సోమవారం భక్తుల రద్దీ

వేములవాడ,అక్టోబర్27, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయంభీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది.కార్తీక సోమవారం పురస్కరించుకొని వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. భక్తులు స్వామివారికి కోడెముక్కులు, అభిషేకాలు, గండా దీపం, నిత్య కళ్యాణం, చండీ హోమం, సత్యనారాయణ వ్రతాలు, లింగార్చనలు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. భక్తులు ఉసిరిచెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి, భక్తి శ్రద్ధలతో దీపారాధనలు చేశారు.ప్రతి కార్తీక సోమవారం శ్రీ స్వామివారికి, అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు ఆలయ అర్చకులు, వేదపండితులచే వైదికంగా నిర్వహించబడునని అధికారులు తెలిపారు.భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చూడాలని ఈవో రమాదేవి ఆలయ సిబ్బందికి



సూచించారు. భీమేశ్వరంలో ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాల గూర్చి భక్తుల అభిప్రాయాలు ఈవో రమాదేవి అడిగి తెలుసుకున్నారు.





# వ్యాపారులకు అండగా ఉంటాం

**మా ప్యానెల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్‌టౌన్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):అర్బన్ బ్యాంకు నిర్వహణలో



వ్యాపారుల పాత్ర కీలకమనీ, నీతిమంతమైన సేవలందించేందుకు తమ ప్యానెల్ కు వ్యాపార వాణిజ్య ప్రతినిధులు మద్దతుగా నిలిచి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో వ్యాపారస్తుల సహకారం ఎంతో అవసరమని తమ ప్యానెల్ ను దీవించాలని కోరారు. వ్యాపారులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని ప్రముఖ వాణిజ్య వ్యాపార ప్రాంతాలైన టవర్ సర్కిల్ ప్రకాశం గంజి శాస్త్రి రోడ్ లో వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. వర్తకులు..వ్యాపారస్తులు.. వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రముఖులను రాజేందర్ రావు కలిసి అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో తమ ప్యానల్ కు మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకోసం తమ ప్యానెల్ ను గెలిపించాలో వారికి పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ తమ ప్యానెల్ లో అన్ని వర్గాలకు పెద్దపీట వేశామని సామాజిక న్యాయం పాటించామని తెలిపారు. తమ ప్యానల్ అభ్యర్థులు నీతిగా నిజాయితీగా అంకితభావం మంచి ఆలోచన వ్యక్తిత్వంతో పాటు సామాజిక సేవ చేయడంలోనూ ముందున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చింద శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోలివాడ చంద్రకళ కు మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు

గోదావరిఖని , అక్టోబర్ 27(ప్రజా జ్యోతి): తెలంగాణ మిత్ర మండలి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు గోలివాడ చంద్రకళ చేస్తున్న సమాజ సేవకు తగిన గౌరవం దక్కింది.ప్రతిష్ఠాత్మక మదర్ థెరిస్సా ప్రతిభా సేవారత్న అవార్డు ఆమెను వరించింది.అభినయ కల్చరల్ ఆర్ట్స్ 42వ వార్షికోత్సవం సందర్భంగా గోదావరిఖని ఆర్ సి ఓ ఏ క్లబ్ లో జరుగుతున్న కళోత్సవాలలో చంద్రకళను నిర్వాహకులు మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు.మూడు దశాబ్దాలుగా స్వచ్ఛంద సంస్థ ద్వారా చంద్రకళ పూట గడవని ఎంతోమంది నిరుపేదలు,నిస్సహాయులకు, అనారోగ్య బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ చేయూత అందించడమే గాకుండా నిరుపేద యువతుల వివాహాలను దగ్గరుండి జరిపించడం,పేద విద్యార్థులకు సాయం అందిస్తున్నారు.పర్యావరణ పరిరక్షణలో తనవంతు పాత్రగా అనేక ఏళ్లుగా పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలను స్వయంగా తయారు చేసి ప్రతి ఏటా పంపిణీ చేస్తున్నారు.కరోనా విపత్తు సమయంలో ఆ వ్యాధి బారిన పడిన వారికి ఉచితంగా పోషకహారం,మందులను పంపిణీ చేశారు.ఆమె సేవలను గుర్తించి అభినయ కల్చరల్ సంస్థ అధ్యక్షులు రేణికుంట్ల రాజమౌళి మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య,రేణికుంట్ల సుశీల,సులోచన పాల్గొన్నారు.



# అంగన్ వాడీలు అందించిన సేవలు మరువలేనివి

**బీజేపీ అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతాం**

**ఎంపీ లాడ్స్ తో పిల్లలకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయండి**

**కరీంనగర్ 'పోషణ మాసం' ముగింపు ఉత్సవాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్**




**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 27( ప్రజాజ్యోతి):** కోవిడ్ మహమ్మారి సమయంలోనూ, అనేక క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు అంగన్ వాడీలు అందించిన సేవలు మరువలేమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లోని కళాభవన్ లో సోమవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు నిర్వహించిన 'పోషణ మాసం' ముగింపు ఉత్సవాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు.వారి సేవలను గుర్తించడంతోపాటు వేతనాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే తప్పనిసరిగా అంగన్ వాడీలకు వేతనాలను పెంచుతామని చెప్పారు. దేశంలో ఒకప్పుడు చిన్నపిల్లలు పోషకాహార లోపంతో ఇబ్బందులు పడ్డారని, అనేక వ్యాధుల బారిన పడ్డారని చెప్పారు. మోదీ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతోపాటు పౌష్టికాహారం అందించేందుకు శ్రీకారం చుట్టడమే కాకుండా విజయవంతంగా పోషణ్ అభియాన్ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు పేరుతో ఉచితంగా రూ.5 లక్షల వైద్యం అందిస్తోందన్నారు. బస్తీ దవాఖానాలతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద ఎత్తున కేంద్రమే నిధులు ఇస్తోందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, సూదులు, దూది సహా అన్ని వస్తువులు కేంద్ర నిధుల ద్వారా కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఆసుపత్రులకు భవనాల నిర్మాణానికి సైతం కేంద్రమే నిధులు ఇస్తోందన్నారు. ప్రజలకు ఆరోగ్యం, పోషణపట్ల అవగాహన కల్పించేందుకు మహిళలు ఏర్పాటు చేసి స్టాళ్లను కేంద్ర మంత్రి సందర్శించారు. చిన్నారులకు పోషణ, ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించేందుకు మహిళలు చేతి గ్లౌజ్ తరహాలో తయారు చేసిన ఉత్పత్తులు కేంద్ర మంత్రిని ఆకర్షించాయి. వీటిని ప్రతి ఒక్క పిల్లవాడికి అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎంపీ నిధుల నుండి వాటిని కొనుగోలు చేయించేందుకు సిద్ధమని చెప్పారు. అట్లాగే గతంలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.12 లక్షలు కూడా కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) అశ్విని, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సహా పలువురు ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు.



# సింగరేణిలో ప్రారంభమైన విజిలెన్స్ వారోత్సవాలు

**ప్రతి ఉద్యోగి నిజాయితీగా పని చేయాలని ఆర్జీవన్ జీఎం పిలుపు**




**గోదావరిఖని , అక్టోబర్ 27(ప్రజా జ్యోతి) :** సింగరేణిలోవిజిలెన్స్వారోత్సవాలుఘనంగాప్రారంభమయ్యాయి. సోమవారం ఆర్జీ-1 ఏరియాలోని అన్ని గనులు జీడీకే 1అండ్3,2అండ్2ఏ,11ఇంక్లైన్,జీడీకేఓసీ-5,సి.యస్.పి,ఏరియా హాస్పిటల్ తో పాటు అన్ని డిపార్ట్ మెంట్ లలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు.ఆర్జీ1 జియం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ హాజరై విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు %-%2025 నుప్రారంభించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని,ఈ నెల 27నుంచి నవంబర్ 2 వరకు వారం రోజులపాటు విజిలెన్స్ మన అందరి ఉమ్మడి భాధ్యత అనే నినాదంతో ఈ ఏడాది విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఎన్నో సహజ వనరులు,అపరిమితమైన మానవ వనరులు ఉండికూడ మనదేశం తగినంత వేగంగా అభివృద్ధి చెందకపోవడానికి కారణం అవినీతి ఒక ప్రధాన కారణమన్నారు.అవినీతిని నిర్మూలించాడానికి కేవలం ప్రభుత్వం రూపొందించే చట్టాలు,నిబంధనలు మాత్రమే సరిపోవని,ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి సామాజిక భాధ్యత కలిగి ఉండాలన్నారు.అవినీతి,లంచగొండితనాలకు వ్యతి రేకంగా ఆచరణ ప్రారంభించాలని సూచించారు.సింగరేణిలో అవినీతి అనే మాటకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీతో పని చేయాలని జిఎం విజ్ఞప్తి చేశారు.అనంతరం సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు అధికారులు,ఉద్యోగులతో విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం చంద్రశేఖర్,ఏజంట్ చిలుక శ్రీనివాస్,ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం ప్రతినిధి శ్రావణ్ కుమార్,ఏఐటి.యుసి జి.యం ఆఫీస్ ప్రతినిధి రాజు,అధికారులు ధనలక్ష్మి భాయి,మోహన్‌రావు,బీమా,లక్ష్మిరాజు,ఫిరోజ్‌ఖాన్,హన్మంతరావు, రాజన్న,సెక్యూరిటీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సీఎస్ఐ వెస్లీ క్యాథడ్రల్ చర్చిలో సీపీ ప్రార్థనలు



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 27,ప్రజాజ్యోతి:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ సీఎస్ఐ వెస్లీ క్యాథడ్రల్ చర్చిలో పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలు మరువలేనివని సీపీ కొనియాడారు. గత 15 సంవత్సరాలుగా పోలీస్ అమరవీరుల సంస్మరణ ప్రార్థనలు ఇక్కడ జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు రామచందర్ రావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీలత, సబ్ ఇన్స్పెక్టర్ సురేందర్, పీస్ కమిటీ సభ్యులు గఫార్, జనార్దన్ రెడ్డి, నికోలస్, సత్యానందం, సురేష్ చంద్రరావు, పాస్టర్లు దయాకర్, గిద్యోను, సాలమోన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువలో పడి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నిందితుడి మృతి



**కోనరావుపేట: అక్టోబర్.27(ప్రజా జ్యోతి):** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి కాలువలో శవమై తేలిన ఘటన కోనరావుపేట మండలం మల్కాపేట శివారులోని బ్రిడ్జి దగ్గర కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యం కావడంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.?సిరిసిల్ల చిన్న బోనాలకు చెందిన గోస్కుల పరశు రాములు ఆదివారం చిన్నబోనాల నుండి తన భార్య, పిల్లలను చూడడానికి కోనరావుపేటలోని అత్తగారి గ్రామానికి వచ్చాడు. అక్కడ మద్యం సేవించి, తిరిగి చిన్నబోనాలకు వెళు తుండగా, మల్కాపేట శివారులో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో అతనిని పట్టుకున్నారు. ?పోలీసులు వాహనం స్వాధీనం చేసుకుని ?పరశురాములు పరిస్థితి చూసి, పోలీసులు అతని వాహనాన్ని తమ అధీనంలోకి తీసుకొని, అతనిని మల్కాపేట గ్రామంలో సిరిసిల్లకు వెళ్లే బస్సు ఎక్కించినట్టు సమాచారం. బస్సు ఎక్కిన కొద్ది దూరం తర్వాత అతను దిగిపోయి, గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ పడుతూ కనిపించాడని స్థానికులు తెలిపారు. **ఉదయం కాలువలో మృతదేహం:**?పరశురాములు రాత్రికి ఇంటికి తిరిగి రాకపోవడంతో, అతని తల్లి గోస్కుల కనకవ్వ, మల్కాపేటలో ఉండే అల్లుడు రాజు కలిసి వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం మల్కాపేట శివారులోని బ్రిడ్జి దగ్గర ఉన్న కాలువలో ఒక వ్యక్తి బోర్లా పడి కనిపించాడు. దగ్గరకు పోయి చూసేసరికి అది పరశురాములు మృతదేహంగా గుర్తించారు. పరశురాములు?తల్లి ఫిర్యాదు మేరకు, కోనరావుపేట ఎస్సై కె. ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# డీట్ వేదికను నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు వినియోగించుకోవాలి

**-జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ -27:** డీట్ వేదికను నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు వినియోగించుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ (డీట్ ) సంచాలకులు నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు/ ఉద్యోగార్థులకు తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ఎక్స్చేంజ్ (డీట్) ఆన్‌లైన్ వెబ్ సైట్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా నందు ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు / ఎస్టీ ఉద్యోగార్థులు ఇట్టి అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అయ్యో పాపం-చిన్నోడా

**- స్కూలు వ్యానుకు ఢీకొని బాలుడు మృతి**

**- గ్రామంలో విషాద ఛాయలు**





**రామడుగు,అక్టోబర్ 27(ప్రజా జ్యోతి) :**అయ్యో పాపం చిన్నోడా అంటూ యాక్సిడెంటును చూసిన అందరూ కంటతడి పెట్టుకుంటున్నారు. రామడుగు మండల కేంద్రంలో బాలుడు ఢీకొని మృతి చెందిన ఘటన గ్రామస్తులను కలిచి వేసింది. స్థానికుల వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన మామిడి సాత్విక్ నాలుగేళ్ల బాలుడు సాయంత్రం స్కూలు వ్యానుకు ఢీకొనగా తలకు తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. తలకు బలమైన గాయాలు తగలగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.బాలుడు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుపుకున్నాయి.నాలుగేళ్లకే నిండు నూరేళ్లు నిండాయా అంటూ కుటుంబ సభ్యులు,బంధువులు శోకసంద్రంలో మునిగారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , అక్టోబర్ 27:** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు.సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి,దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థుల కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ ఓపెన్ హౌస్

**-పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన-విద్యార్థుల ను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన**

**-సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి**







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ 27:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., ముఖ్య అతిథిగా పాల్గొని మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్ ., పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచేందుకు గోదావరిఖని పట్టణంలో ని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్లు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా నేడు కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థులకు ప్రజల రక్షణ, భద్రత, మహిళ భద్రత, నేరాల నియంత్రణ నేరస్థుల పట్టుకోవడం కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో,సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి. తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి షీ టీమ్స్ పని తీరు, ఉండే వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఆర్ ఏ సి పి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ , కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్ , ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్,షీ టీమ్స్ ఎస్ ఐ లు , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిజేఐ గవాయ్ పై జరిగినదాడి ని ఖండిస్తున్నాం

**- కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంద రాజు**



**మానకొండూర్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పైన రాకేష్ కిషోర్ చేసిన దాడిని ఎమ్మార్పీఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంద రాజు అన్నారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 1న హైదరాబాదులో జరిగే చలో హైదరాబాద్ నిరసన ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి భారీ సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తరలిరావాలని మంద రాజు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుండి బస్సులు బయలుదేరుతాయని నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. ఇట్టి దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోస్టర్ ఆవిష్కరణలో మానకొండూర్ మండల ఇన్చార్జి ఎల్కపెల్లి పౌలు, నూనె మల్లయ్య, సిరిగిరి రాజయ్య, నూనె కుమార్, రడపాక సంజీవ్, సిరిగిరి సారయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రంలో వైభవంగా సామూహిక కార్తీక దీపోత్సవం

**-ఆలయ ప్రాంగణంలో దీపారాధన- దీపాలు వెలిగించిన ఈవో ఎల్ రమాదేవి**

**వేములవాడ, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఆరవ రోజుభీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, శ్రీ భీమేశ్వర సదన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందఅధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయఈవోఎల్రమాదేవిపాల్గొని,దీపాలు వెలిగించారు. నవంబర్



20వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ ఈఓ రమాదేవి పేర్కొన్నారు.

# నషాముక్త్ భారత్ అభియాన్ విద్యార్థులకు అవగాహన

**బీర్ పూర్, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి):** బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి.. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల ఎస్సై. రాజు మాట్లాడుతూ..వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా చాలా మంది డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని, మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. ఒత్తిళ్లను అధిగమించేందుకు స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం, సామాజిక సేవ వంటి అనేక మార్గాలు ఉన్నాయని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మకం, వినియోగం సమాచారాన్ని పోలీసులకు ఇవ్వడం అందరి బాధ్యత అని తెలిపారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ఐ.సి.డి.ఎస్




సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అవి ఆరోగ్యానికి, సమాజానికి నష్టం కలుగజేస్తయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ మేఘ శ్యాం, సఖిసూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాదు లో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

**- జస్టిస్ బి.ఆర్. గవాయి పై దాడి అంటే "రాజ్యాంగం" పై జరిగినట్టే**

**- దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీయాలని చూస్తే ఊరుకోం**

**- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్**

**మెట్‌పల్లి, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి :** నవంబర్, 1, హైదరాబాద్ నడిబొడ్డున నిర్వహించే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ తెలిపినారు . ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు "పద్మశ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం మెట్టుపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెట్టుపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ ఆత్మగౌరవం,కంటే తమకు ఏది ముఖ్యం కాదని, దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని చెట్టుపెల్లి లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఆత్మగౌరవ విషయంలో రాజీ పడటమంటే ప్రాణం లేని నిర్జీవంతో సమాన మని ఆయన అన్నారు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి పై జరిగిన దాడి దేశంలోని యావత్ దళిత సమాజం పై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని, ఇది దేశ ప్రజాస్వామిక విలువలపై, రాజ్యాంగ, స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని చెట్టుపల్లి లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్, 01,న హైదరాబాద్ నడిబొడ్డున నిర్వహించే దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను దళిత ప్రజా ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగులు అంబేద్కర్ వారసులు, మహిళ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, మహిళలందరూ, యావత్ దళితులందరూ, అధిక సంఖ్యలో పాల్గొని అటు ప్రదర్శనను చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని లక్ష్మణ్ పిలుపు నిచ్చారు. కోర్టులో



విచారణ జరుగు తున్నప్పుడు "చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి" పై రాకేష్ కిషోర్ అనే అతను ఒక అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడని ఇది ఎంత బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ వారు వెను వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. అలాగే అతనిపై చట్ట పరమైన కేసు లను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు దయ్యాల హనుమంతు, ములుగు రామచంద్రం, రాజేందర్, ఎర్రవెల్లి మోహన్, శ్రీరామ్ దామోదర్, సంతోష్ మోహన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తుపాన్ కారణంగా రైతులు జాగ్రత్తలు పాటించాలి

**-తహసీల్దార్ జయంత్ కుమార్**

**తంగళ్ళపల్లి అక్టోబర్ 27:(ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు



రాబోయే మూడు రోజులు తుపాన్ ప్రభావంతో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తంగళ్ళపల్లి తహసీల్దార్ జయంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతులు తక్షణమే సెంటర్ల ద్వారా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని కుప్పలుగా చేసి టార్పాలిన్ కవర్లతో కప్పి వర్షానికి తడవకుండా చూడాలనీ,రాబోయే మూడు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగనున్నందున వర్షాలు తగ్గే వరకు హార్వెస్టర్ కోతలు తాత్కాలికంగా నిలిపివేయాలన్నారు. పంట నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని అధికారులకు సహకరించాలని రైతులకు తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# దాడి కేసులో నిందితుడి కి జైలు శిక్ష

**జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్27,ప్రజాజ్యోతి.** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని తాటిపల్లి గ్రామానికి చెందిన మారంపెల్లి లక్ష్మణ్ ను మద్యం మత్తులో బెరిగిడి ప్రశాంత్ అనే వ్యక్తి దాడి చేసిన ఘటన లోనిందితుడి కి 2 సంవత్సరాల జైలు శిక్ష,రూ 4200 /- జరిమాన విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జ్ లావణ్య తీర్పు వెలువరించారు.కేసు వివరాలోనికి వెళ్తే జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని తాటిపల్లి గ్రామానికి చెందిన మారంపెల్లి లక్ష్మణ్ కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నాడు. 2022 సంవత్సరములో తాటిపల్లి లో గల %దీజ% సంఘం భవనానికి నిందితుడు ప్రశాంత్ వెళ్ళి,మద్యం మత్తులో లక్ష్మణ్ ను తిడుతూ, కుడిచేతితో చెంప మీద కొట్టి, మెడ వంచి, వీపు మీద కొట్టడం జరిగినది, బాధితుడు గాయాలతో పోలీస్ స్టేషన్కి వచ్చి ఫిర్యాదు చేయగా, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో నిందితుడు బెరిగెడి ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి ,కోర్టులో ప్రవేశపెట్టగా నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష, 4200 జరిమాన విధించారు.

# మెట్ పల్లి నూతన ఎంపీడీవో గా మోత్కూరి సురేష్


**మెట్ పల్లి, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల



పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా మోత్కూరి సురేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

**కొడిమ్యాల, అక్టోబర్ 27,(ప్రజాజ్యోతి):** మండలం తిప్పాయపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్ మాస్టర్ గా సేవలందించి పదవి విరమణ పొందిన చిట్టంపల్లి సత్యం-మాధవి దంపతులను ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బొక్కెన అరుణ్ కుమార్ హాజరై సత్యం దంపతులను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి వచ్చిన నాటి నుండి విద్యార్థుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని గుర్తుచేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సత్యం-మాధవి దంపతులు తమ జీవితాన్ని విద్యారంగానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అంజన్న ఆలయంలో కార్తీకమాస దీపోత్సవం



**మల్యాల ,అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కార్తీకమాసం మొదటి సోమవారం సాయంత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో దీపోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఓం ఆకారంలో పేర్చిన దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు, అర్చకులు ,వేద పారాయణ దారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా అలువల శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరణ



**మల్లాపూర్ అక్టోబర్ 27,ప్రజాజ్యోతి:**మల్లాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా అలువల శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. మండలంలోని అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు సహకరించాలని కోరారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి. సిమ్రితారెడ్డి జాతీయ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.ఇటీవల హనుమకొండ పట్టణంలో రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 69వ బాక్సింగ్ పోటీలలో పారమిత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి. సిమ్రితారెడ్డి అండర్ 17 బాలికల 75 నుంచి 80 కేజీల విభాగంలోఅత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం గెలిచి ఈ నెల 28 నుండి నవంబర్ 3 వరకు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటానగర్ పట్టణంలో నిర్వహించనున్న 69వ జాతీయ ఎస్. జి. ఎఫ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనబోతుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థి పి. సిమ్రితారెడ్డి ని, బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణ ను అభినందించారు.



# అధికారుల ధనదాహానికి వ్యక్తి బలి

- ఆగిన కొండగట్టు గత అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డ్ గుండె
- మూడేళ్ల పాటు ఉద్యోగం మూడు నెలల నుండి ఇంటికే పరిమితం
- ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసై - దిక్కుతోచని స్థితిలో కుటుంబ సభ్యులు





**మల్యాల, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:** కొండగట్టులో గత మూడు సంవత్సరాలుగా అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహించిన వ్యక్తి అధికారుల ధన దాహానికి బలి అయ్యాడా ? అంటే అవుననే వాదనలే వినిపిస్తున్నాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రెక్క ఆడితే కానీ డొక్కా ఆడని పరిస్థితిలో కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన మూడు సంవత్సరాలు సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించిన నాచుపల్లి గ్రామానికి చెందిన బోయిని నరేందర్(44) (నారాయణ) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. తనకు భార్య ఒక కూతురు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.మూడు సంవత్సరాలుగా కొండగట్టు ఆలయంలో అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన సెక్యూరిటీ గార్డ్ గా ఉద్యోగం నిర్వహిస్తున్న తనను మూడు నెలలుగా అవుట్సోర్సింగ్ ఏజెన్సీ అధికారులు పక్కన పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యాడు. కొండగట్టు ఆలయ అధికారులను, అవుట్సోర్సింగ్ ఏజెన్సీ అధికారులను పలుమార్లు కలిసిన ప్రయోజనం లేకపోయింది. ఊర్లో ఎవరిని డబ్బులు అడిగిన ఇవ్వకపోవడంతో మనోవేదనకు గురై, చేయడానికి పని లేక ,డబ్బులు దొరక్క మద్యానికి బానిసైన బోయిని నరేందర్ (నారాయణ) మృతి చెందడంతో అతని కుటుంబం దిక్కులు తోచని పరిస్థితుల్లోకి వెళ్లిపోయింది. గత కొన్ని రోజుల క్రితం తనను విధుల్లోకి తీసుకోవాలంటూ ఆలయ ఈవోను సంప్రదించినట్లు ఈవో సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. తాను విధులు నిర్వహించాలంటే తమకు కొంత మొత్తం చెల్లించాలని ఏజెన్సీకి సంబంధించిన ఒక వ్యక్తి కోరినట్లు విశ్వసనీయ సమాచారం. తాను ఆ డబ్బు చెల్లించలేక విధుల్లోకి చేరలేక ఆర్థిక ఇబ్బందులకు గురి అయినట్లు వినికిడి. అయితే గత కొన్ని నెలల క్రితం పాత ఏజెన్సీ గడువు ముగియగా కొత్త ఏజెన్సీ కోసం టెండర్ వేయడంతో కరీంనగర్ కు చెందిన ఏజెన్సీ సెక్యూరిటీ గార్డులను రిక్రూట్మెంట్ చేసుకోవడానికి టెండర్ పొందింది. టెండర్ పొందిన ఏజెన్సీ మరొక వ్యక్తికి సబ్ ఏజెన్సీ ఇవ్వడంతో గతంలో చేసిన సెక్యూరిటీ గార్డులపై పెత్తనం చేలాయిస్తున్నారని, ఎప్పుడూ లేనివిధంగా రన్నింగ్ టెస్ట్, బ్రీతింగ్ టెస్ట్ ,డిప్స్, బ్లడ్, యూరిన్ ,ఈసీజీ లాంటి టెస్టులు చేస్తూ తమను ఇబ్బంది పెట్టినట్లు సెక్యూరిటీ గార్డులు ఈవో దృష్టికి తీసుకెళ్లిన విషయం అందరికీ విధితమే.ఇంత జరుగుతున్నా అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ పొందిన ఏజెన్సీ అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. బోయిని నరేందర్ ఉన్న ఉద్యోగాన్ని కోల్పోయి మనస్థాపానికి గురై హోటల్ హార్ట్ ఎటాక్ తో మరణించడానికి ఆ వ్యక్తి కారణమంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కొండగట్టు గుట్టపై కిందిస్థాయి ఉద్యోగులపై జరుగుతున్న పని ఒత్తిడి దోపిడిని పై అధికారులు గుర్తించి దాని కి కారకులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని నరేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేలా ఏజెన్సీ పై ఒత్తిడి తీసుకురావాలని ఆలయ అధికారులను ప్రజలు, అంజన్న భక్తులు కోరుకుంటున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తినిమల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్**



**మల్యాల, అక్టోబర్ 27 ,ప్రజా జ్యోతి:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం తక్కళ్లపల్లి ప్యాక్స్ ఆధ్వర్యములో కొంపల్లి, తక్కళ్లపల్లి, మ్యాదంపల్లి, మనాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ సింగల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్ల లో అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు.ఈ కార్యక్రమములో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, పాక్స్ మల్యాల వైస్ ఛైర్మెన్ మ్యాక లక్ష్మణ్, పాక్స్ డైరెక్టర్ మంజుల నరసింహారెడ్డి, రంగు తిరుపతి, సుల్తాన్ లచయ్య, భాస్కర్ రావు , నర్సయ్య, గుర్రం వెంకన్న, మరాఠీ సత్తయ్య,మిల్కూరి గంగారెడ్డి, చంద్రయ్య, బత్తిని మనోజ్ క్రాంతి గౌడ్ , ముదిగంటి రాజు,దిండు ప్రవీణ్,సురేష్,మరాఠీ బుచ్చిరెడ్డి, గంగారెడ్డి,శంకర గౌడ్, గౌతంసర్, అరుణ్ శ్రావణ్ ,సంజీవ్,రాజారెడ్డి, పాక్స్ కార్యదర్శి మనోజ్ , బండారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణ ను కలిసిన శ్రీ ఆంజనేయ వ్యాయామశాల కమిటీ సభ్యులు

**జగిత్యాల, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి :** జగిత్యాల పట్టణంలో సోమవారం రోజున ఎమ్మెల్సీ ఎల్ రమణ ను కలిసి ఈ నెల 2025 అక్టోబర్ 29 బుధవారం రోజున ఉదయం 11:00 గంటలకు శ్రీ ఆంజనేయ వ్యాయామశాల ప్రారంభోత్సవంసందర్భంగా ఆహ్వానించిన వ్యాయామశాల సొసైటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో వ్యాయాంశాల వ్యవస్థాపక అధ్యక్షులు నీలగిరి వికాస్ రావు , ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల పరంధాములు పాల్గొన్నారు.



## శాతవాహన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి కులపతి కి ఆహ్వానం



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ నవంబర్ 7న జరగనున్న రెండవ స్నాతకోత్సవానికి రంగం సిద్ధం చేశారు. ఇందులోభాగంగాముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఆహ్వానానికి ఉపకులపతి తో పాటు విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఆచార్య జాస్తి రవికుమార్, విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణఅధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ తో కలిసి వెళ్లారు.

## వరి ధాన్యం, మొక్కజొన్న పత్తి కొనుగోళ్లు ప్రారంభం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ 27 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 161 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ప్రస్తుతం 51 కొనుగోలు నడుస్తున్నాయని అన్నారు. మిగతా 110 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోను గన్నీ సంచులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తేమశాతం కొలిచే మీటర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, ఇతర సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. వరి దాన్యంలో తేమ 17 శాతం కంటే తక్కువగా ఉండాలన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 2389, కామన్ గ్రేడ్ కు రూ. 2369 ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సన్న రకం వరి దాన్యానికి ప్రభుత్వం రూ. 500 అదనంగా చెల్లిస్తుందన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అంశాలపై కంట్రోల్ రూమ్ నంబర్ 7330751364 ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో మొక్కజొన్న కొనుగోలుకు ఐనవోలు, ఎల్కతుర్తి లో కేంద్రాలను ఏర్పాటు చేసామని, వేలేరు, కమలాపూర్ లోని వ్యవసాయ మార్కెట్, ధర్మసాగర్, వంగ పహాడ్ లలో త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మొక్కజొన్న లో 14% తేమ ఉన్న వాటికి క్వింటాకు రూ. 2400 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పత్తి కొనుగోలుకు జిల్లాలో 2025–26 సంవత్సరానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదన మేరకు పరకాల లోని జిఎం రెడ్డి కాటన్ ఇండస్ట్రీస్, ధనలక్ష్మి కాటన్ మిల్, ఆత్మకూరులోని శ్రీ హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్, వరంగల్ లోని శ్రీకృష్ణ కాటెక్స్ జిన్నింగ్ మిల్లు ద్వారా పత్తిని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పత్తిలో 8 శాతం ఉన్నట్లయితే రూ. 8110, 9 శాతం తేమ ఉంటే రూ. 8029, 10 శాతం తేమ ఉంటే రూ. 7948, 11 శాతం తేమ ఉన్నట్లయితే రూ. 7867, 12 శాతం తేమ ఉన్న పత్తికి రూ. 7786 చెల్లిస్తారని తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రైతులకు సూచించారు.

## రుద్రేశ్వర ఆలయంలో ఘనంగా కార్తీక సోమవారము ప్రథమ పూజలు



**హనుమకొండ 27 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** శ్రీ రుద్రేశ్వర స్వామి 1000 స్తంభముల దేవాలయంలో కార్తీకమాసం ప్రథమ సోమవారం ఉదయము 4:30 నిమిషాలకు మంగళ వాయిద్య సేవ సుప్రభాత సేవ ఉత్థిష్ట గణపతికి ఆరాధన రుద్రేశ్వర స్వామికి పాశుపత ఏకాదశ అనుద్రాభిషేకము నిర్వర్తించి భక్తుల కోరికలు నెరవేరాలని వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని నమ్మక చమకాదులతో రుద్ర అధ్యాయములతో రుద్రాభిషేకము 200 మంది పరమశివ భక్తులచే నిర్వహించబడింది మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించి కార్తీక ప్రథమ సోమవారము వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు పూజా కార్యక్రమాలలో కేంద్ర పురావస్తు శాఖ ఆల్ ఇండియా డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రాష్ట్ర శాఖ సూపరిండెంట్ నిహాల్దాస్ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ కృష్ణ చైతన్య జోగులాంబ దేవాలయం కన్సర్వేటర్ అసిస్టెంట్ మల్లేశం వరంగల్ కేంద్ర పురావస్తు శాఖ కన్జర్వేటర్ అసిస్టెంట్ దేవాలయాన్ని సందర్శించి ఆలయ ప్రాంగణం ఆలయం పరిశీలించి ఇలాంటి దేవాలయం కల ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప దేవాలయ గారి కలను కొట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప కార్యం అని, ఇంకా దేవాలయ ప్రాంగణంలో గార్డెన్ సెంటర్ లైటింగ్ సిస్టం భూగర్భ డ్రైనేజీలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు తదనంతరం గర్భాలయంలోని రుద్రేశ్వరునికి పంచామృత అభిషేకం నిర్వహించారు ఈ సందర్భంలో చిత్తూరు జిల్లాకి సంబంధించిన వెన్నెల పెళ్లి మఠాధిపతి శ్రీ శ్రీ కృపానంద మహేశ్వర స్వామి పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఓం నమశ్శివాయ అనేది పంచాక్షరి మహామంత్రం యజుర్వేదంలోని నాలుగో ఖండంలో వృద్ధాప్యం ఉంది రుద్రాధ్యాయము మధ్యలో అస్తమానువాగం వస్తుంది అస్తమానువాకం చివర పాదములో నమఃశివాయ అనే పదాన్ని పెట్టారు ఈ నమశ్శివాయ అనే ముందు వయస్కరాయచాని బహిష్కరాజ అంటే గురువు గృహప్రవేశం లో పంచాక్షరిని పొందాలి వీరశైవుడు శు భకారకులైన బస్మాన్ని రుద్రాక్షలను ధరించి పవిత్రమైన తూర్పుకు గాని ఉత్తర ముఖంగా గాని కూర్చోవాలి ధవళ వస్త్రం కప్పిన దర్భాసనం పై కూర్చుని ఊపిరి పీల్చుకోవడం పూరక ఊపిరి వదలడం కుంభక రేచక రూపమైన ప్రాణాయామం చేయాలి ఆ రకంగా ప్రాణశక్తి పొంది శ్రీ శివదేవుని ధ్యానించి పరమశివతత్వాన్ని బోధించే శివ పంచాక్షరి మంత్రం జపించాలి శివ తత్వము నిస్వార్ధతత్వం శివుడులోని భోళాతనం కలగలిసిన పరిపూర్ణ స్థితిలో మనసు శరీర ధర్మాలనుంచి విడిపడి ఆ సర్వేశ్వరుని పాదాల చెంత చేరాలి ముక్తిని ప్రసాదించమని వేడుకోవాలి.

## శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 27( ప్రజాజ్యోతి):** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి దంపతులు కూడా సుడా చైర్మన్ కుటుంబంతో కలిసి శ్రీవారి సేవలో పాల్గొన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ నాయకుడు దొంత రమేష్ కూడా పాల్గొన్నాడు.

## విధి నిర్వహణలో పోలీసుల ప్రాణ త్యాగాలు మరువలేనివిజి

**-వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ చల్లా వెంకట్రాజం**

**- హన్మాజిపేటలో సైకిల్ ర్యాలీ**




**వేములవాడ, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి):** వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో హన్మాజిపేట గ్రామంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగాసోమవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అమరులైన పోలీస్ లకు నివాళిగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్, మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు, ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకోవటం మన బాధ్యత అని గుర్తు చేశారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎప్పటికి వారి త్యాగాలు మరువబోదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, వేములవాడ రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైసమ్మ సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్ 27, (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ లో గల బంగారు మైసమ్మ అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంకు విచ్చేసిన ప్రభుత్వ విప్ కు నిర్వాహకులు స్వాగతం పలికారు. అర్చకులు ఆశీర్వచనం గావించారు.

## మహిళా భక్తులకు దీపప్రదాన కార్యక్రమం

**హనుమకొండ అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో సాయంత్రం భక్తిశ్రద్ధలతో దీపప్రదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ ఆదేశాల మేరకు మహిళా భక్తులకు ఉచితంగా దీప ప్రమిదలు, వత్తులు, నువ్వుల నూనె పంపిణీ చేయడం జరిగింది.